# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
26-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:8

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## సిద్దిపేట

# నీదా.. నాదా.. సై!



### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రిని చేస్తా

సిద్దిపేటలో కాంగ్రెస్ గెలుస్తుందా? హరీష్ రావును ఓడిస్తుందా? కెసిఆర్ కుటుంబాన్ని అక్కడి నుంచి లేకుండా చేస్తుందా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటించారు. దశాబ్దాలుగా ఒకే కుటుంబానికి అవకాశం ఇస్తున్న సిద్దిపేట ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి ఒక ఛాన్స్ ఇవ్వాలని కోరారు. అలా ఇస్తే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేను మంత్రిని చేస్తానంటూ హామీ ఇచ్చారు.

- నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ ఓపెన్ ఆఫర్
- పూర్తి పట్టు సాధించిన హరీష్ రావు
- ఆయనను ఓడించడం అంటే అసాధ్యం అంటున్న విశ్లేషకులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అయితే రేవంత్ విజ్ఞప్తి చేశారు ఓకే. కానీ సిద్దిపేట నుంచి కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉందా? అనేది ఇప్పుడు కొత్త చర్చ.

**రెండు దశాబ్దాలకు పైగా..**

రెండు దశాబ్దాలకు పైగా సిద్దిపేటకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, తన్నీరు హరీష్ రావు. ప్రతి గడప ఆయనకు తెలుసు. గణనీయమైన అభివృద్ధితో అక్కడి ప్రజల మనసును గెలుచుకున్నారు. హరీష్ రావు లేని రాజకీయం సిద్దిపేటలో లేదు. ఆయన మద్దతు ఉంటేనే వార్డు సభ్యుడు నుంచి పెద్ద స్థాయి లీడర్ వరకు ఎదిగేది. రాజకీయాలకు అతీతంగా

- మిగతా 3వ పేజీలో

# జగన్మోహన్ రెడ్డిని నమ్మిన జీవన్ రెడ్డి?!



ఆయన ఒత్తిడితోనే గులాబీ పార్టీలోకి

తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త ప్రచారం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. గులాబీ పార్టీలో చేరుతానని ప్రకటన చేశారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నారు. అయితే ఈ నిర్ణయం వెనుక ఏపీ నేత ఉండడం ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చకు దారితీస్తోంది.

- మిగతా 2,3వ పేజీలో

# అమరావతికి చట్టబద్ధత!

- ఈనెల 28న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక
- పార్లమెంట్ సమావేశాల్లో కీలక నిర్ణయం తీసుకోనున్న కేంద్రం
- ఇక కదిలించలేని స్థితికి ఏపీ రాజధాని



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** అమరావతికి శాశ్వతం అనే పదం జోడించాలని కూటమి ప్రభుత్వం స్ట్రాంగ్ గా నిర్ణయం తీసుకుంది. గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత తీసుకురావాలన్న నిర్ణయానికి వచ్చింది. ఏకాభిప్రాయంతో

తెలంగాణలో కొత్త పార్టీ ఆవిర్భవించనుందా? కల్వకుంట కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నారా? అందుకు ముహూర్తం ఫిక్స్ అయ్యిందా? శ్రీరామనవమి సందర్భంగా కొత్త పార్టీని ప్రకటించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. గులాబీ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు కవిత. ఈ తరుణంలో సొంత పార్టీని ప్రకటించేందుకు సిద్ధపడ్డారు.



## కల్వకుంట్ల కవిత

# దూకుడు!

- కొత్త పార్టీ ప్రకటనకు ముహూర్తం ఫిక్స్
- శ్రీరామ నవమి నాడే ముందడుగు
- పోటీ చేయబోయే నియోజకవర్గం సైతం ఫిక్స్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తన తెలంగాణ జాగృతిని.. తెలంగాణ ప్రజా జాగృతిగా మార్చి పొలిటికల్ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేశారు. అయితే అందుకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా పార్టీని ప్రకటిస్తారని సమాచారం. అయితే అందుకు వేదికగా నిజామాబాద్ ను

3లో

# ఆర్నెళ్ల ముచ్చటేనా?



### మంత్రి అజారుద్దీన్ భవితవ్యం ఏంటి?

మహమ్మద్ అజారుద్దీన్.. ఈ పేరు తెలియని వారు ఉండరు. ఇండియన్ క్రికెట్ కెప్టెన్ గా రాణించిన ఈ క్రీడాకారుడు పొలిటికల్ గాను ఎంట్రీ ఇచ్చారు. కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రవేశించారు. అయితే ఆయనకు అనుకొని అదృష్టం వరించింది. గత ఏడాది అక్టోబర్ 31న అప్పటికప్పుడు నేరుగా క్యాబినెట్ మంత్రి అయిపోయారు. రేవంత్ సర్కార్ లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

- ఆరు నెలల కిందట మంత్రిగా బాధ్యతలు
- ఏ చట్టసభల్లోనూ సభ్యత్వం లేని వైనం
- ఈనెల 30 తో ముగుస్తున్న గడువు
- ఎమ్మెల్సీగా ఆమోదం తెలపని గవర్నర్
- రాజీనామా చేయక తప్పదా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

అయితే ఆయన పదవీకాలం ఏప్రిల్ 30తో ముగిసిపోనుంది. తప్పకుండా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఎన్నిక కాకుండానే ఆయన మంత్రి పదవి ఇచ్చే పట్టారు. అలా చేపట్టిన వారు చట్టసభల్లో ఆరు నెలల్లోగా సభ్యుడు కావాల్సి ఉంటుంది. కానీ ఆయన పేరును ఎమ్మెల్సీగా ప్రతిపాదన చేసినా గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు. దీంతో ఆయన మంత్రి పదవి మూన్నాళ్ళ

2లో

# గద్దర్ అవార్డులపై అవినీతి ముద్ర!

- ఈవెంట్ నిర్వహణలో భారీగా అక్రమాలు
- ముంబై సంస్థకు నిర్వహణ బాధ్యతలపై అనుమానం
- ప్రచార అస్త్రంగా మార్చుకుంటున్న గులాబీ పార్టీ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**



గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం లో భారీ అవినీతి జరిగిందా? కోట్ల రూపాయలు దారి మళ్లించారా? అవసరానికి మించి ఖర్చు చేశారా? అంటే అవుననే అంటున్నారు గులాబీ పార్టీ నేతలు. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ గద్దర్ అవార్డులపై సంచలన విమర్శలు చేశారు.

తాజాగా ఆయన మీడియా ముందుకు వచ్చి చాలా రకాల ఆరోపణలు చేశారు. మొత్తం నిధుల ఖర్చుపై వివరించే ప్రయత్నం చేశారు. మళ్లీ గులాబీ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.

2లో

## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు

పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,మార్చి25(ఆర్ఎన్ఎ): ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం

2లో

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల

పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు

ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి



# గద్దర్ అవార్డులపై అవినీతి ముద్ర!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే ఇప్పుడు చర్చ నడుస్తోంది. ప్రధానంగా ఫార్ములా ఈ కార్ రేస్ తెరపైకి వచ్చిన తరుణంలో.. గద్దర్ అవార్డ్స్ లో అవకతవకలు జరిగాయి అంటూ గులాబీ పార్టీ బయట పెట్టినట్లు తెలుస్తోంది.

**ఉగాదినాడు అవార్డులు..**

ఉమ్మడి రాష్ట్రంలో సినీ, టీవీ కళాకారులకు నంది అవార్డులు అందించేవారు. అయితే రాష్ట్ర విభజనతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రజా కళాకారుడు గద్దర్ పేరుతో అవార్డులను అందించింది. మొన్న ఉగాది నాడు కళాకారులకు ప్రధానం చేసింది. అయితే ఈవెంట్ నిర్వహణకు దాదాపు రూ.11 కోట్లు ఖర్చు చేశారని.. భారీగా అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఈవెంట్ నిర్వహణను ముంబైకి చెందిన సంస్థకు అప్పగించడం పై స్థానిక కళాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కళాకారులకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో నిర్వహించిన ఈ వేడుకల్లో అవినీతి జరగడం అంటే ఆయన ఆత్మ క్షోభించడం అని ఎక్కువ మంది వ్యాఖ్యానిస్తున్నారు.



**గులాబీ పార్టీ హాట్ కామెంట్స్..**

అయితే ఇప్పుడు గులాబీ పార్టీ దీనినే హైలెట్ చేస్తోంది. ముప్పేట దాడి చేస్తోంది. ఆ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఖర్చు చేసిన వివరాలను గణాంకాలతో సహా వెల్లడించారు. సోషల్ మీడియాలో అది ఇప్పుడు విపరీతంగా వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అసలు ఖర్చు జరిగింది నాలుగు కోట్లు అయితే.. అదనంగా ఖర్చు చేసినట్లు ఆరోపించారు. అసలు ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ మంత్రి ఎందుకు రాలేదు అని ప్రశ్నించారు. ఈవెంట్ నిర్వహణకు తెలంగాణలో ఏజెన్సీ దొరకలేదా? దీనికి ఓపెన్ టెండర్లు పిలిచారా? లేకుంటే ప్రభుత్వమే తమకు అనుకూలమైన వారికి టెండర్లు కట్టబెట్టిందా? అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లింపులు నిలిచిపోయాయి కానీ.. ఇలాంటి ఈవెంట్ల ద్వారా భారీగా అవినీతికి పాల్పడుతున్నారు అంటూ ఆరోపించారు శ్రావణ్. మొత్తానికి అయితే తెలంగాణలో గద్దర్ అవార్డ్స్ ఇప్పుడు వివాదాస్పదంగా మారుతున్నాయి. చూడాలి ముమ్ముందు ఈ పరిణామాలు ఎటు వైపునకు దారితీస్తాయో..

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా-ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

జగిత్యాల: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం

చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# ఆర్నెళ్ల ముచ్చటేనా?



(మొదటి పేజీ తరువాయి)

ముచ్చటగా మిగిలి పోనుంది. కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓట్ల కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారు. కానీ ఆ అదృష్టం కేవలం ఆరు మాసాలకు మాత్రమే పరిమితం అయ్యింది.

**జూబ్లీహిల్స్ బైపోల్ సమయంలో..**

మొన్న ఆ మధ్యన బిఆర్ఎస్ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆకస్మిక మృతితో అక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. అయితే అధికార పార్టీ పాలనకు రెఫరండంగా మారింది ఆ ఎన్నిక. దీంతో కాంగ్రెస్ పార్టీ అక్కడ గెలుపొందేందుకు రకరకాలుగా ప్రయత్నాలు చేసింది. ముస్లిం ఓటు బ్యాంకు అధికంగా ఉండడంతో వారికోసం మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు సీఎం రేవంత్. అయితే అంతవరకు ఆయన ఏ చట్టసభల్లోనూ సభ్యుడు కాదు. దీంతో ఆయనను ఎమ్మెల్సీని చేసి మంత్రివర్గంలో కొనసాగించాలని చూశారు సీఎం రేవంత్. అయితే ఆరు నెలల్లో ఎమ్మెల్సీ గా ఎన్నిక కావడం అంత సులభం కాదని కాంగ్రెస్ పార్టీ ముందుగానే గ్రహించింది. అయినా సరే మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించింది. తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా కింద ప్రస్తుతానికి రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆ రెండు స్థానాల్లో ఇప్పటికే కోదండరాం, అజారుద్దీన్ పేర్లను మంత్రివర్గం ఆమోదించి గత ఏడాది ఆగస్టు 30న గవర్నర్కు పంపింది. కానీ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత గవర్నర్ ఈ ఫైల్ ను పెండింగ్లో పెట్టారు. ప్రస్తుతం కొత్త గవర్నర్గా శివప్రతాప్ శుక్ల బాధ్యతలు చేపట్టడం.. సుప్రీంకోర్టులో ఉన్న కేసు విచారణకు రావడం ఒకేసారి జరిగింది. ఒకవేళ మంత్రి మండలి సిఫారసు చేసిన పేర్లను గవర్నర్ ఆమోదించకుండా పెండింగ్లో పెడితే.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది అత్యున్నత న్యాయస్థానం.

**కొత్త గవర్నర్ తో కష్టమే..**

కేంద్ర ప్రభుత్వం కొత్త గవర్నర్ ను నియమించింది. తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన నేపథ్యంలో ఆయన నియామకం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనను గవర్నర్ ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే ఎలా? అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఒకవేళ సుప్రీంకోర్టు సూచన మేరకు హైకోర్టుకు వెళ్తే వెనువెంటనే విచారణ జరిగే అవకాశం లేదు. సమయం చూస్తే వారం రోజులు కూడా లేదు. ఇటువంటి కేసులకు మూడు నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. అదే జరిగితే రెండోసారి కూడా అజారుద్దీన్ చట్టసభల్లోకి ఎంపికయ్యే దారులన్నీ మూసుకుపోతాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మంత్రి పదవికి అజారుద్దీన్ రాజీనామా చేయక తప్పదు. ఒకటి రెండు రోజుల ముందే రాజీనామా చేయించాలని కాంగ్రెస్ హాయ్ కమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మే 16 తర్వాత జరిగే మంత్రివర్గ విస్తరణలో మరోసారి క్యాబినెట్ లోకి తీసుకోవాలని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది నవంబర్ 14తో ప్రజాకవి గోరటి వెంకన్న తో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. వెంకన్న స్థానంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని సూచిక ప్రాయంగా నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తో కలిసి సుదీర్ఘ మంతనాలు జరిపారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అజారుద్దీన్ రాజీనామా చేయక తప్పదు అని పొలిటికల్ పండితులు అంచనా వేస్తున్నారు.

**వెంటాడుతున్న పాత కేసు..**

మరోవైపు మహమ్మద్ అజారుద్దీన్ కు పాత కేసు ఒకటి వెంటాడుతోంది. ఆయన 2020 నుంచి 2023 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆ సమయంలో రూ.3.8 కోట్ల మేర దుర్వినియోగం జరిగిందని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అభియోగం మోపింది. అప్పట్లో అజారుద్దీన్ ముందస్తు బ్రెయిన్ తీసుకున్నట్లు కూడా పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడిచింది. ముఖ్యంగా ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో మౌలిక వసతుల కల్పనకు గాను జరిపిన పనుల్లో 20 కోట్ల రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి అజారుద్దీన్ ను తప్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తరుణంలోనే గవర్నర్ ఆయనకు ఎమ్మెల్సీగా ఆమోదిస్తారా? లేదా అనే సందిగ్ధత కొనసాగుతోంది.



# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింద్గి÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ÷ూక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

# అమరావతికి చట్టబద్ధత!

అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి అనేది అపహాస్యంగా మారింది. పూర్తిగా నిర్వీర్యం అయింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో ఐదేళ్లపాటు అమరావతి రాజధాని వెనక్కి వెళ్ళిపోయింది. అలాగని మూడు రాజధానులు అనేవి అమలు కాలేదు. ఇటువంటి తరుణంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి పూర్వ వైభవం వచ్చింది. అయితే అమరావతికి భూములు ఇచ్చిన రైతుల్లో మాత్రం అదే భయాందోళన నెలకొంది. ఒకవేళ అధికార మార్పిడి జరిగితే మళ్లీ అమరావతికి కదలిక వస్తుందని వారిలో ఒక రకమైన భయం వెంటాడుతూ వచ్చింది. అందుకే కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. దేశంలో ఏ రాజధానికి లేనివిధంగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని సరికొత్త ఆలోచన తెరపైకి వచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించగలిగింది కూటమి ప్రభుత్వం.

**అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..**

ఈనెల 28న ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ఆరోజు ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే అసెంబ్లీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరు కావడం లేదు. అయినా సరే ఈ సమావేశం నిర్వహించడానికి సహేతుకమైన కారణం ఉంది. అదే అమరావతి రాజధాని. ఈనెల 28న అసెంబ్లీ సమావేశానికి కూటమి పార్టీల ఎమ్మెల్యేలంతా హాజరుకావాలని ప్రత్యేక వర్తమానం అందించింది కూటమి ప్రభుత్వం. ఆరోజు అమరావతి ఏకైక రాజధాని అంటూ తీర్మానం చేస్తూ ఏపీ అసెంబ్లీ కేంద్ర ప్రభుత్వానికి ఒక తీర్మానం పంపించనుంది. ఆ తీర్మానాన్ని గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఒక చట్టబద్ధత కల్పించనుంది అమరావతికి. ఇక అధికారం మారినా.. బలమైన ప్రభుత్వాలు వచ్చినా.. అమరావతిని కదిలించలేని స్థితిలో పెట్టనున్నారన్నమాట. అదే జరిగితే ఇక అమరావతి శాశ్వతం.

**ఏకాభిప్రాయంతో అమరావతి..**

2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఏకాభిప్రాయంతో అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం అంగీకారం తెలిపారు. అమరావతికి మరిన్ని భూములు సేకరించాలని సూచనలు కూడా చేశారు. కానీ అదే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారు. అమరావతి అనేది ఏకైక రాజధాని కాదు.. పాలనా వికేంద్రీకరణకు ఈ రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరం అని తేల్చి చెప్పారు. అంతకు ముందున్న ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చేశారు. ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా తన నిర్ణయాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ సాంకేతికంగా అది వీలు కాలేదు. చట్టపరంగా అడుగడుగునా ఇబ్బందులు ఎదురయ్యాయి. తాను అనుకున్న మూడు రాజధానులను ఏర్పాటు చేయలేక.. టిడిపి ప్రభుత్వం నిర్ణయించిన అమరావతి రాజధాని నిర్మాణం చేయలేక.. ఐదేళ్లపాటు ఇట్టే కాలాన్ని గడిపేశారు. దానిని ఏపీ ప్రజలు తప్పు పడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో శిక్షించారు.

**అమరావతి రైతుల డిమాండ్ అదే..**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త సందడి ప్రారంభమైంది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభం అయ్యాయి. అయితే ఎక్కడో ఒక అనుమానం. అదే సమయంలో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగుస్తోంది. ఇటువంటి తరుణంలో ఏపీ రాజధానికి చట్టబద్ధత కావాలి. కదిలించలేని స్థితికి చేరాలి. ఇప్పుడు సీఎం చంద్రబాబు చేస్తోంది అదే. ఈనెల 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరావతిని ఏకైక రాజధానిగా ప్రతిపాదించనున్నారు. ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి నివేదించనున్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది.

# రాష్ట్రంలో ఎట్రోల్ కొరత లేదు

## డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు

### కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి

### కేంద్రమంతరి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది.





# సిద్దిపేట నీదా.. నాదా..సై!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరితోనూ తన సంబంధాలు మెరుగుపరుచుకుంటూ వచ్చారు. కెసిఆర్ సిద్దిపేట నుంచి నాలుగు సార్లు గెలిస్తే.. హరీష్ రావు మాత్రం ఐదుసార్లు వరుసగా గెలిచారు. అటువంటి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారు అని రేవంత్ రెడ్డి అనడంలో తప్పులేదు కానీ... అతిగా నమ్మకం పెట్టుకోవడం మాత్రం ఇబ్బందికరమే.

**నాలుగు దశాబ్దాల కిందట కాంగ్రెస్..**

చివరిసారిగా సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది 1983లో. 1985 నుంచి 2001 ఉప ఎన్నిక వరకు గెలుస్తూ వచ్చారు కెసిఆర్. ఆ నియోజకవర్గ నుంచి గెలిచిన ఆయన తెలుగుదేశం పార్టీ నుంచి మంత్రి అయ్యారు. డిప్యూటీ స్పీకర్ కూడా అయ్యారు. 1999లో టిడిపి తరపున గెలిచి తరువాత ఆ పార్టీకి రాజీనామా చేసి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. 2001లో టిఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచారు కెసిఆర్. అటు తరువాత ఆ నియోజకవర్గాన్ని హరీష్ రావుకు విడిచిపెట్టారు. హరీష్ రావు ఆ నియోజకవర్గాన్ని గులాబీ పార్టీకి కంచుకోటగా మార్చేశారు. ఇప్పుడు హరీష్ రావును ఓడిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం చూస్తుంటే మాత్రం అదో సాహసం అనే చెప్పాలి. అయితే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావును ఓడించాలన్న కృత నిశ్చయంతో ఉన్నారు రేవంత్ రెడ్డి. అందుకే సిద్దిపేట ప్రజలకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు.

**మంత్రిగా హ్యాట్రిక్..**

అయితే ఇదే హరీష్ రావు తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టారు. 2004లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంది టిఆర్ఎస్. ఆ ఎన్నికల్లో గెలిచారు హరీష్ రావు సిద్దిపేట నుంచి. అలా రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించారు. 2009లో రెండోసారి ఎమ్మెల్యే అయ్యారు. 2014లో గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. కెసిఆర్ ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖను దక్కించుకున్నారు. 2018లో మరోసారి గెలిచి మంత్రివర్గంలో చేరారు. తెలంగాణలో కీలక నేతగా మారిపోయారు. అయితే మొన్నటి ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోవడంతో హరీష్ రావును ఎలాగైనా పడగొట్టాలని రేవంత్ భావిస్తున్నారు. అందుకే సిద్దిపేట ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఒకవేళ రేవంత్ కోరినట్టు సిద్దిపేట ప్రజలు కాంగ్రెస్కు అవకాశం ఇస్తే మాత్రం హరీష్ రావు పొలిటికల్ కెరీర్ ముగిసినట్టే. కానీ అది ఎంత మాత్రం సాధ్యం కాదని విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. అంతలా సిద్దిపేటను కంచుకోటగా మార్చేశారు హరీష్ రావు. అయితే ఈ ఇద్దరిలో ఎవరి మాట నెగ్గుతుందో అన్నది 2028లో తేలనుంది.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

## ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మోహరింపు

### అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

వాషింగ్టన్: ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెడీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷–గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది. ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు.

# కల్వకుంట్ల కవిత దూకుడు!

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి నాడు ఉదయం ఎనిమిది గంటలకు తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ ప్రకటన చేస్తారని తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ ప్రారంభం అయింది. పార్టీ సింబల్ తో పాటు విధివిధానాలను సైతం ప్రకటిస్తారని సమాచారం. తాను పోటీ చేయబోయే నియోజకవర్గంపై కూడా ఆమె స్పష్టత ఇస్తారని జాగృతి వర్గాలు చెబుతున్నాయి.

**తెలంగాణ ప్రజా జాగృతి..**

తెలంగాణ జాగృతి పేరిట ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి తనకంటూ ఉనికి చాటుకున్నారు కవిత. తన తండ్రి గులాబీ పార్టీ ద్వారా రాజకీయాలు చేస్తూ వచ్చారు. కానీ ఆ పార్టీ విధానాలను విభేదిస్తూ గళం ఎత్తారు. ఈ క్రమంలోనే ఆమె సస్పెన్షన్కు గురయ్యారు. అయితే తాను స్థాపించిన తెలంగాణ జాగృతిని పొలిటికల్ పార్టీగా తీర్చిదిద్దారు. తెలంగాణ ప్రజా జాగృతిగా ప్రజలకు పరిచయం చేస్తూ సరికొత్త రాజకీయ పార్టీగా తీర్చిదిద్దాలని భావించారు. ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా నిజామాబాదులో ఉదయం 8 గంటలకు తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కవిత ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**తెలంగాణ అస్తిత్వమే టార్గెట్..**

తెలంగాణ అస్తిత్వంతో పాటు అభివృద్ధిని టార్గెట్



చేసుకుని కవిత పార్టీ పని చేయనున్నట్లు సమాచారం. పార్టీని ప్రకటించడమే కాదు తన రాజకీయ వ్యూహాన్ని సైతం కవిత అదే వేదిక నుంచి వెల్లడిస్తారని తెలుస్తోంది. తెలంగాణ జాగృతి పేరిట ఇప్పటివరకు కార్యకలాపాలు చేశారు కవిత. దానిని ప్రజా జాగృతి పార్టీగా మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు రాజకీయంగా ముందడుగు వేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ పేరుతో పార్టీ నమోదు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు ఢిల్లీ హైకోర్టులోను వీలైనంత త్వరగా ఎన్నికలు కమిషన్ గుర్తించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే తెలంగాణ ప్రజా జాగృతి పార్టీలో యువతకు, తెలంగాణ ఉద్యమకారులకు పెద్దపీటవేసేలా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**మహిళలకు పెద్దపీట..**

ఇప్పటికే తెలంగాణ జాగృతి తనకంటూ ఉనికి చాటుకుంది. తెలంగాణ మహిళా సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధించింది. అందుకే ఇప్పుడు పొలిటికల్ పార్టీ ద్వారా మహిళలకు కూడా పెద్దపీట వేయాలని చూస్తున్నారు కవిత. ఒకవైపు యువత, మరోవైపు మహిళలు,, ఇంకో వైపు ఉద్యమకారులు అన్నట్టు కవిత తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అయితే కవిత ప్రయాణం ప్రారంభించిన నేపథ్యంలో తప్పకుండా గులాబీ పార్టీపై ఆ ప్రభావం ఉంటుంది. కానీ తెలంగాణను సాధించడమే కాదు రెండుసార్లు తెలంగాణను పాలించింది గులాబీ పార్టీ. అయితే మారిన పరిణామాల క్రమంలో ఆ పార్టీ వెనుకడుగు వేసింది. దానిని అందిపుచ్చుకునేందుకు కవిత ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో ఎంతవరకు వర్కౌట్ అవుతారో చూడాలి.

# జగన్మోహన్ రెడ్డిని నమ్మిన జీవన్ రెడ్డి?!

కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ రాజకీయాలకు ఇష్టపడని జీవన్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ఏపీ నేత తనకు ఫోన్ చేసిన విషయాన్ని స్వయంగా ప్రకటించారు. ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. జీవన్ రెడ్డి పార్టీ మారడం వెనుక ఏపీ నేత ప్రమేయం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సదరు ఏపీ నాయకుడి ఒత్తిడి మేరకు మాత్రమే జీవన్ రెడ్డి గులాబీ పార్టీ గూటికి చేరినట్లు సరికొత్త టాక్ నడుస్తోంది.

**ఉమ్మడి ఏపీలోనే సీనియర్..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల్లో జీవన్ రెడ్డి ఒకరు. తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఆయన తరువాత క్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఎదిగారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆ పార్టీలోనే ఉన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రి పదవి చేపట్టారు. తెలంగాణలో కెసిఆర్ శకం మొదలైన తర్వాత కూడా అక్కడి ప్రజలు జీవన్ రెడ్డిని గుర్తించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం పాలైనప్పటికీ జీవన్ రెడ్డిని గెలిపించిన చరిత్ర కరీంనగర్ జిల్లా ప్రజలది. అంతలా తన ముద్ర చాటుకున్నారు జీవన్ రెడ్డి. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గులాబీ దాటికి తుడిచిపెట్టుకుపోయినప్పటికీ నిలబడ్డారు జీవన్ రెడ్డి. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో గెలిచి కాంగ్రెస్ పార్టీని సజీవంగా నిలపగలిగారు.

**రాజశేఖర్ రెడ్డి మాదిరిగా..**

ఒక్క మాటలో చెప్పాలంటే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మాదిరిగా కాంగ్రెస్ పార్టీ అంటే తన మనసులో ఒక కోటనే కొట్టుకున్నారు జీవన్ రెడ్డి. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత జీవన్ రెడ్డికి తగిన ప్రాధాన్యం లభించలేదు. అసలు కాంగ్రెస్ పార్టీ ఉనికి లేని రోజుల్లో జండా పార్టీల నేత ఆయన. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నేతను గుర్తించిన దాఖలాలు లేవు. పైగా కాంగ్రెస్ పార్టీలో అవమానాలతో పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు జీవన్ రెడ్డి. అందుకే విసిగి వేసారి పోయారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టేందుకు ఇష్టపడలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబును ఎదుర్కొన్నారు. తరువాత కెసిఆర్ కు వ్యతిరేకంగా రాజకీయాలు చేశారు. అటువంటి జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోలేక సతమతం అవుతున్నారు. అయితే ఆ సమయంలో జీవన్ రెడ్డి లాంటి నేత తమ పార్టీ వైపు వస్తే ప్రయోజనం అని గుర్తించింది గులాబీ పార్టీ. కానీ జీవన్ రెడ్డి నుంచి సానుకూలత రాలేదని తెలుస్తోంది.

**జగన్ ఫోన్ కాల్..**

అయితే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ఏపీ నేత నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అదే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అట. తనకు కూడా కాంగ్రెస్ పార్టీ చాలా అన్యాయం చేసిందని ఆయన చెప్పుకొచ్చారట. అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చి తనకంటూ ఒక పార్టీ ఏర్పాటు చేసుకున్నానని చెప్పారట. తన తరువాత అంత చరిష్మ మీకే ఉందని చెప్పారట. గులాబీ పార్టీలో చేరాలని సూచించారట. అందుకే జీవన్ రెడ్డి కెసిఆర్ పార్టీలో చేరాలనుకున్నారట. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఇదే ప్రచారం నడుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు మాత్రమే జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అయితే ఒక రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ నుంచి.. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మరో ప్రతిపక్ష పార్టీలో చేరడం అనేది ఒక సాహసమే. కేవలం జగన్మోహన్ రెడ్డి మాటను నమ్మి జీవన్ రెడ్డి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి ఈ ప్రయత్నం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో.

# ఇప్పసారాపై సభలో గందరగోళం

### బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రుల ఆగ్రహం

హైదరాబాద్: బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా శాసనసభలో గందరగోళం నెలకొంది. భాజపా ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యల పట్ల మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి మాత్రం ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ భాజపా ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా.. మరేదైనా పేరు పెట్టుకోవాలని అన్నారు. దీన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తప్పుబట్టారు. ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. దివంగత మహిళా ప్రధానిని భాజపా ఎమ్మెల్యే అవమానించారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. భాజపా నేతలు ఇందిరమ్మ మీద ఇంకా అక్కసు ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఇందిరాను అవమానించడమంటే మహిళా సమాజాన్ని అవమానించినట్లే అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




# 10 నెలల పసికందుకు అరుదైన శాస్త్ర చికిత్స




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం ప్రాంతానికి చెందిన 10 నెలల బాబు ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న తరుణంలో ఆ బాబు తల్లిదండ్రులు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించి వైద్యులు అత్యాధునిక హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారని ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వెల్లడించారు . ఇది వారసత్వంగా వచ్చే అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే అరుదైన ఎముక మజ్జ వ్యాధి . గతేడాది డిసెంబర్ 26న సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు . సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమె గాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు మరియు ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు . శస్త్రచికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయిందని ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా , రక్తస్రావం , ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించి తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించారు . బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించుకున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో వీతీ. శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

# పెన్షనర్ల మధ్య విభజన వద్దు




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం పెన్షనర్ల మధ్య విభజన వద్దు కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం పెన్షనర్ల మధ్య విభజన ఉంటుందని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల తహసిల్దార్ కార్యాలయాల మరియు ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈరోజు పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం ఆమోదించిన మార్చి 25న నిరసన దినంగా పాటించి భారత ప్రధానమంత్రి కి జిల్లాలోని అన్ని మండలాల ద్వారా మహా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. చట్టం రద్దు కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందలాదిమంది పెన్షనర్లు ఈరోజు నల్లబ్యాడ్జీలు ధరించి వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పెన్షనర్ల మధ్య విభజన వద్దని పెన్షన్ హక్కుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫ్ల కార్డులు చేతగోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ పెన్షనర్లను గ్రూపులుగా విభజించి పెన్షన్ సవరణలను అర్హత ఉన్నవారికి ఎప్పటినుండి పెన్షన్ సవరణలు ఎప్పటినుండి అమలు చేయాలని అధికారం కేంద్ర ప్రభుత్వం లో ఉందని ఇది గతంలో నకారా గారు సాధించిన న్యాయ పోరాటానికి వ్యతిరేకమని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు ప్రధానమంత్రి పంపించే వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జిల్లా కార్యదర్శి టి జనార్దన్ రావు కాజా మొయినుద్దీన్ పి జానయ్య జిల్లా నాయకులు బి ఉపేందర్ రావ్ సి బాబురావు నగర శాఖ నాయకులు పి బసవరావు వెంకటేశ్వర్లు రాధాకృష్ణ రమేష్ ఆదినారాయణ సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో వాటాకై అసెంబ్లీ బాట

## మార్చి 26న జరిగే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపు




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మీద పిలుపునిచ్చారు ఖమ్మం సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా నుంచి డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు మరియు నిరుద్యోగులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**డిమాండ్స్:**

- నిరుద్యోగ భృతి కై బడ్జెట్ లో నిధులు కేటాయించాలి
- జాబ్ క్యాలెండరు ను అమలు చేయాలి
- ఉద్యోగాల భర్తీకై తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలి
- యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి
- రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి
- క్రీడా రంగం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి నరేష్, రావులపాటి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ధనాలకోట రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(అమనగల్):** ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. 5వ వార్డులోని పేదలను ఆదుకోవడమే లక్ష్యమని గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు.



# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**చౌటుప్పల్,మార్చి 25, క్రైమ్ మిర్రర్:** వాహనదారులు రహదారిపై ప్రయాణించేటప్పుడు రహదారి నిబంధనలు పాటిస్తూ జీవితాన్ని రక్షించుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ లు ఆంజనేయులు, సైదిరెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం సూచించారు. బుధవారం పురపాలక కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ప్రమాదల నివారణపై ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు, సైదిరెడ్డి లు పాల్గొని వాహనాదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారించడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు లో ప్రయాణం చేసేవారు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని, మలుపుల వద్ద వేగం తగ్గించాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనం నడపడం, చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని తెలిపారు. వాహనదారులు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు, రవాణా శాఖలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ కార్యదర్శి ఎండి అతహార్ పాష, కోశాధికారి సిలివేరు మంగయ్య, ట్రాఫిక్ కానిస్టేబుల్ జగన్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.





# కష్టకాలంలో తోడుగా వార్డు ప్రజలు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా

**రామకృష్ణాపూర్ మార్చి 25 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్ కు చెందిన సుర చెన్నమల్లు అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో 1వ వార్డు యువత, స్థానిక ప్రజలు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.20,000లను బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశనవేణి సత్యనారాయణ, పోగుల మల్లయ్య, పిల్లి సతీష్, ముక్తి శ్రీనివాస్, మేకల కుమారస్వామి, భుక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్,మార్చి 25, క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నది కావున అందులో భాగంగా చౌటుప్పల్ ని కూడా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి నాయకులు కోరారు. బుధవారం చౌటుప్పల్ ఆర్డీవో అధికారికి చౌటుప్పల్ నియోజకవర్గ సాధన సమితి నాయకులు చౌటుప్పల్ ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చౌటుప్పల్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, దాదాపు 7 మండలాల ప్రజలు విద్యా, వైద్యం, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఈ చౌటుప్పల్ పైన ఆధారపడి నిత్యం వేల సంఖ్యలో ఇక్కడికి రాకపోకలు నిర్వహిస్తుంటారనీ తెలిపారు. చౌటుప్పల్ అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండడం వల్ల వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడ నివసిస్తుండడంతో ఇది అన్ని రకాలుగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అర్హత ఉన్నదన్నారు. చౌటుప్పల్, నారాయణపూర్, గట్టుప్పల్, చిట్యాల, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి మండలాలను కలిపి చౌటుప్పల్ ని కేంద్రంగా చేసుకుని చౌటుప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం



**చౌటుప్పల్,మార్చి 25, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఈనెల 27 శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో శ్రీ సీతారాముల కళ్యాణానికి బుధవారం తలంబ్రాలకు వడ్లు వలిచి తయారు చేసే కార్యక్రమంను చౌటుప్పల శ్రీ సీతారామచంద్ర స్వామి మహిళా భక్త మండలిచే నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ప్రతి సంవత్సరం ఒడ్లువలచి తలంబ్రాలు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. చౌటుప్పల ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగాలని , అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ సంధ్య, దేవాలయ ధర్మకర్త వర్కాల వెన్నెల, వెన్ రెడ్డి సంధ్య, బొబ్బిళ్ళ సంధ్య, కామిశెట్టి శ్రీదేవి,ఉప్పల కుసుమ, డాక్టర్ మంచి కంటి రాజేశ్వరి, ఉప్పల దీపిక, వనం మమత,దాడి పద్మ నిమ్మల అండాలు, జూకంటి రేవతి, గర్దాసు లక్ష్మి, యామిని, మల్లె శాలిని, రాజపేట శ్రీలత, మామిడి వెంకటమ్మ, నెక్కంటి అనూష ,రమాదేవి బద్దంస్వప్న, కథాల ఆశ, గోషిక లక్ష్మి, బొడిగె లావణ్య, మచ్చ అంబిక తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption



తెలంగాణ జిల్లాలు



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### సేవాలాల్ మహారాజ్ విగ్రహంతో పాటు హైదరాబాద్ సమీపంలో ఆలయం నిర్మించాలి

### లంబాడీలను అడవికి పరిమితం చేయవద్దు

### బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ బుధవారం తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కడ్తాల్ పోలీసులు దశరథ్ నాయకులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశంలో ఎస్సీ ఎస్టీల ప్రజలకు మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలు ఘోరంగా విఫలం అయ్యాయని రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే ముందస్తుగా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా కడ్తాల్ మండల పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నమ్మక ద్రోహం, రైతును నమ్మించి గొంతు కోశారన్నారు. మహిళలను అబద్దాలతో మోసం చేశారు. యువత భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చారని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షన్ దార్ల ఆశలపై నీళ్లు చల్లారని, 6 గ్యారంటీలు,13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా తెలంగాణ సమాజంలోని ప్రతీ వర్గాన్ని కాంగ్రెస్ నిలువునా వంచించిందని 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామన్న హామీలు, నేడు అవినీతి, అరాచకం, కమీషన్ల రాజ్యంగా మారాయన్నారు. ప్రజా కంటక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి సన్నద్ధ మైందని కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, అవినీతి సర్కార్ కు కనువిప్పు కలిగించేలా ప్రజల పక్షాన లంబాడి హక్కుల పోరాట సమితి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ రామ్ చందర్ నాయక్ శ్రీను నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్ నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు శీను నాయక్ దేవా నాయక్ మల్లేష్ నాయక్ భిక్య నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాలిడేషన్ యాక్ట్ ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 25, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం చౌటుప్పల ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆమోదయోగ్యం కానీ వాలిడేషన్ ఆక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ చౌటుప్పల్ మండలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు బుధవారం నిరసన దినం పాటించారు. విశ్రాంత ఉద్యోగులలో విభేదాన్ని కలిగిస్తూ 2025 కు పూర్వం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఒకరకంగా 2026 తరువాత రిటైర్డ్ అయిన ఉద్యోగులకు మరొక రకంగా కరువు భాత్యాన్ని, పే రివిజన్ కమిషన్ వ్యత్యాసమును కల్పింపచేయుటకు సృష్టించిన వాలిడేషన్ యాక్టును ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని విశ్రాంత ఉద్యోగులు కోరారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి వెల్మ శేఖర్ రెడ్డికి ,మండల తహసిల్దార్ వీరాభాయి లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య, ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, సంఘ నాయకులు చోల్లేటి రాజయ్య, నారగోని కృష్ణయ్య, బిక్కు నాయక్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**చౌటుప్పల్, మార్చి 25, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సిటిజన్ బ్యాంక్ చౌటుప్పల్ శాఖలో సిటిజన్ బ్యాంక్ ఖాతాదారుడైన వెలిమినేడు గ్రామానికి చెందిన ఎంపాల వెంకటరెడ్డి (57) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు బ్యాంకు ఖాతాదారుడు కావడంతో వారికి మంజూరైన మూడు లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కును బుధవారం బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం నరేంద్ర కుమార్ వారి చేతుల మీదుగా మృతుడి భార్యకు చెక్కును అందజేశారు .ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జె పూర్ణయ్య,సిబ్బంది పాల్గొన్నారు.






## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ ముహూర్తం ఖరారు

**చౌటుప్పల్, మార్చి 25 , క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ ముహూర్తంను మే13 న జరుపుటకు నిర్ణయించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. బుధ వారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మను మయ సంఘం అధ్యక్షుడు పంతంగి మదన చారి, కార్యదర్శి శశిభూషణాచారి, కోశాధికారి పోలోజు సత్యనారాయణ చారి, గౌరవ అధ్యక్షులు శానకొండ రాజు చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరు కిషోర్, దేవాలయ నిర్మాణ కమిటీ సంఘం అధ్యక్షులు పోలోజు శ్రీనివాస చారి, కోశాధికారి దేవరకొండ నరసింహ చారి, రాచకొండ శ్రీనివాస చారి, పాండు చారి, లక్ష్మీనారాయణ చారి, పోలోజు నాగేష్ చారి,దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు, స్వర్ణకార సంఘం సభ్యులు, విశ్వకర్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

### ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ళ శ్రీనివాస్



**చౌటుప్పల్ ,మార్చి 25, క్రైమ్ మిర్రర్:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శాంతియుతంగా సాగుతున్న 'ఛలో అసెంబ్లీ' పిలుపును అణచివేయాలని చూడటం ప్రభుత్వ పిరికిపంద చర్యయని చౌటుప్పల్ మండల ఎస్ఎఫ్ఐ విద్యార్థి అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు ఎస్ఎఫ్ఐ నాయకులను చౌటుప్పల్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 30% కేటాయింపు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నర సంవత్సరాలు అయినా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు .ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు స్కాలర్షిప్ అందకపోవడం వల్ల విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదన్నారు .పేద విద్యార్థినీ విద్యకు దూరం చేయాలని ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు .అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు ,సంక్షేమ వసతిగృహాలు, కేజీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు .అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు మండల ఉపాధ్యక్షులు వరుణ్ ,మండల నాయకులు రాజు పెరియర్ , తీగుళ్ల శ్రీనివాస్ లు ఉన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో విద్యాహక్కు చట్టం అమలుపర్చాలన్న కన్వీనర్ నల్ల లక్ష్మణ్

### విద్యాహక్కు చట్టం ప్రతి వ్యక్తి హక్కు ? గోపి రజక

### ముఖ్యఅతిథిగా హాజరైన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక



**బషీర్ బాగ్,మార్చి 25(క్రైమ్ మిర్రర్):** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సం.లు గడిచిన విద్యా పేద వర్గాలకు అందటం లేదని గోపి రజక ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చేమకూర రాజు,విద్యా పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, గౌడ శక్తి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నకిరెకంటి శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెల్లా వెంకటేష్,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కుర్మయ్య . అనంతరం గోపి రజక మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి , కొత్త కళాశాలలు, గురుకుల విద్యాలయాలు , డిగ్రీ పీజీ కాలేజీలు మంజూరు చేయాలని, సాంకేతికతతో కూడిన విద్యను అందించాలని, కార్పోరేట్ వ్యవస్థకు దీటుగా విద్యను అందించాలని, కేరళా రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యావ్యవస్థను నడపాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 66% ఉండటం చాలా బాధాకరమని అన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందని అంటారు కానీ అలా జరగటం లేదని వారు అభిప్రాయపడ్డారు.150 కోట్ల జనాభా ఉన్న భారత దేశానికి ఇప్పటి వరకు 4 నోబెల్ బహుమతులు పొందటం ఏమిటని ప్రశ్నించారు.పీజు రియింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్ లో 25 శాతం విద్యకు కేటాయించాలని కోరారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని కోరారు.

# ప్రాపర్టీ టాక్స్ ఏరియర్స్ పై రాయితీ కల్పించాలి

### కౌన్సిలర్ మహమ్మద్ షాహేద్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ ప్రభుత్వం ప్రాపర్టీ టాక్స్ ఏరియర్స్ పై రాయితీ కల్పించి ప్రజలపై పన్ను భారం తగ్గించాలని కల్వకుర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ షాహిద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చిలో టాక్స్ వసూలు సందర్భంగా గత ప్రభుత్వాలు ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ టాక్స్ ఎరియర్స్లో 90శాతం వరకు మాఫీ చేసే ఆనవాయితీ పాటించేవని ఆయన గుర్తు చేశారు. నేడు ప్రభుత్వం ఈ పద్ధతిని పూర్తిగా నిలిపివేసి, గత సంవత్సరం ఎరియర్స్ చెల్లించడానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఆయన విమర్శించారు. జిహెచ్ఎంసిలో మూడు నెలలుగా రాయితీలు కల్పిస్తూ పన్ను చెల్లించేశీదుకు వెసులుబాటు కల్పించిందని అన్నారు. జిహెచ్ఎంసి మాదిరిగానే చిన్న మున్సిపాలిటీలకు జీవో వర్తింప జేయాలని అన్నారు. ఈ సంవత్సరం కూడా 90శాతం ఎరియర్స్ మాఫీపై ఎలాంటి జీవో విడుదల కానప్పటికీ, జిహెచ్ఎంసి పరిధిలో మాత్రం మూడు నెలలుగా రాయితీలతో వసూళ్లు కొనసాగుతున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. చిన్న మున్సిపాలిటీలకు ఒక విధానం.. పెద్ద మున్సిపాలిటీలకు మరో విధానం అమలు చేయడం ప్రభుత్వం చూపుతున్న ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. వ్యాపార సముదాయాలు, దుకాణాలు టాక్స్ చెల్లించకపోతే తాళాలు వేస్తామనే బెదిరింపులకు గురిచేయడం సమంజసం కాదని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో చాలామంది ఇంటి పన్నుల కంటే వాటిపై పడుతున్న ఇంట్రెస్ట్ అధికంగా ఉండి ప్రజలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, ప్రజలకు వ్యాపారులకు టాక్స్ చెల్లించేందుకు మానవతా దృక్పథంతో వారికి తగిన గడువు ఇవ్వాలని షాహిద్ డిమాండ్ చేశారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 26-3-2026

# అడ్డదిడ్డంగా పార్కింగ్ ...

- వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు...
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు.....
- ఒక్కోబండికి రోజుకు అద్దె...




**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఫుట్పార్పై తోపుడు బండ్లు మోటారు వాహనాలపై బార్యానీలు, అల్పాహారం అమ్మేవారి వలన మాదాపూర్ ఐటీసీ కోహినూర్ వద్ద తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతొంది. సుమారు 100 వాహనాలద్వారా తినుబండారులు అమ్మకాలు ఆసిస్తున్నారు. వారి వ్యాపారానికి ఒక సమయం అంటూ ఏమీ లేదు. అర్ధరాత్రి ఫుట్పాత్ వ్యాపారులవద్ద బిర్యానీలు తినడానికి వచ్చిన వారు అక్కడే మద్యంతాగి ఇతరుల పై మర్షణలకు దిగుతున్నారు. ఎన్నో ఏళ్లుగా రామదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో తోపుడు బండ్లతో ఫుడ్ వ్యాపారం జోరుగా సాగుతుంది. అయితే ఇక్కడ వ్యాపారాలు చేసేవారంతా స్థానికులు కాదు. బంజారాహిల్స్, ఆసిఫ్ నగర్, మాదాపూర్, అమర్పేట్ ప్రాంతాలను నుంచి ఇక్కడు వచ్చి బండ్లను వ్యాపారులకు రోజుకు కొంత డబ్బు చొప్పున అద్దెకు ఇస్తుంటారు. దానికి అదనంగా బండికి అడ్వాన్స్ తీసుకుంటారు. వేరువారు అక్కడ వ్యాపారం చేయాలంటే వారి అనుమతి తప్పని సరిగా ఉండాలి. లేకుంటే దాడులు చేస్తారని అక్కడ కొంత మంది వ్యక్తులు చెబుతున్నారు.

**పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు.........**

రాత్రివేళ ఫుడ్ కోసం తోపుడు బండ్ల వద్దకు వచ్చేవారితో అప్రాంతమంతా కారులు, ద్వితీయ చక్రాల వాహనాలతో కిక్కిరి పోతున్నాయి. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. పోలీసులకు మామూళ్లు ముట్టబట్టే ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నా ..పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అర్ధరాత్రి వరకు ఫుడ్ అమ్మకాలు సాగిస్తూ ఘర్షణలకు కారణమౌతున్న తోపుడు బండ్లను అక్కడ నుంచి తొలగించాలని పలువురు అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.



## అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి : నేలకొండపల్లి అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కె ప్రవీణ్ సూచించారు.మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడి కేంద్రంను బుధవారం అక్మకంగా తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు పట్టిక ప్రకారం ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కలిసి మధ్యాహ్నం భోజనం కోసం ప్రభుత్వం నిధులు పెంచారాని సూచించారు. గర్భిణీలు కేంద్రంలో అందే పౌష్టికాహారం తిసుకోవాలని సూచించారు. చిన్నారులు ఉన్నతసేవ అన్ని ఖచ్చితంగా ఇంటి వద్ద ఉన్న వాతావరణం కల్పించనున్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కేంద్రంలో చిన్నారులను చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. సాష్టికాహారం కలిగిన ఆహారంను మాత్రమే అందించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడ కేంద్రంకు వచ్చి అందుతున్న పౌష్టికాహారం ను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## రామప్రభు ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం...



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ 240 డివిజన్లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ను బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న గ్యాస్ సిలిండర్ల పట్టివేత....

**గ్యాస్ సిలిండర్‌లు నిల్వ ఉంచిన, బ్లాక్ లో విక్రయించిన కఠిన చర్యలు....**

**మాదాపూర్ ఇన్స్‌పెక్టర్ కృష్ణమోహన్.....**

మాదాపూర్, క్రైమ్ మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్రిక నగర్ లో అక్రమంగా తరలిస్తున్న 31 సిలిండర్ల వ్యాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా సిలిండర్లను తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఘటన స్థలానికి వెళ్లి తనిఖీ చేయగా 31 సిలిండర్లతో కూడిన ఒక వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నాము. వ్యాన్ డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి అరెస్టు చేశామని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాలుపడితే కఠినమైన చర్యలు ఉంటాయనితెలిపారు. గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో విక్రయించే ప్రయత్నం ఎవరు చేసిన వెంటనే పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.



## "కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, మార్చి 25 (క్రైమ్ మిర్రర్) :** కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని. అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల రూపాయలు పట్టించుకోలేదు. అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు ఉల్లంఘనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, మార్చి 25 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన వేసవి సెలవుల సమయంలో కళాశాలలు ఏ విధమైన రెగ్యులర్ క్లాసులు, ప్రత్యేక కోచింగ్ లేదా రెండవ సంవత్సరం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఎస్యుఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పిస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న కళాశాలలపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎంసెట్ కోచింగ్ పేరుతో, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధం చేస్తున్నామనే నెపంతో, కొన్ని కళాశాలలు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు అవుట్‌గోయింగ్ విద్యార్థులను కూడా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం, చట్ట ఉల్లంఘన. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎన్ ఎస్ యు ఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని అన్ని కళాశాలలకు గట్టిగా హెచ్చరిస్తున్నామని, వెంటనే స్పెషల్ క్లాసులను నిలిపివేయాలి. లేనిపక్షంలో, సంబంధిత కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు, తెలంగాణ ప్రభుత్వ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు సహా, తీసుకునేలా మేము పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.



## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 3వ వార్డ్ లో నిలిచిన మురికి కాలువ పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రధాన సమస్య కోతుల , కుక్కల బెడద నివారించాశీ. గత కొన్ని సంవత్సరాలుగా నారాయణపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అలాగే అక్కడక్కడ మళ్ళీ రెండు మూడు కోతులు, కుక్కలు గ్రామ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు వాటిని కూడా నివారిస్తామని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నిలుపుతానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు సింగం బిక్షపతి, చిలువేరు రమాదేవి శంకర్ , గ్రామ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు,కారోబర్ పున్నం యాదగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు సీజ్....

**ఫిర్యాదులకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు....**

**మూడు బిల్డింగుల సీజ్..**




మియాపూర్ క్రైమ్ మిర్రర్ : మియాపూర్ డివిజన్ లో బుధవారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై ప్రజావాణిలో 16 ఫిర్యాదులు ఇవ్వగా అందులో 3 బిల్డింగులు జి హెచ్ ఎం సి అధికారులు సీజ్ చేయడాన్ని అభినందిస్తున్నాం ఇంకా 13 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా కోరుతూ ఈ సందర్భంగా తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలియజేశారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 26-3-2026


# జిల్లాలో గంజాయి డ్రగ్స్ ని నిర్మూలించాలి





**జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యాలి**

**నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి**

**భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి**

**డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లాలో విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ప్రభుత్వం తక్షణమే నిర్మూలించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని రాజేశ్వరపురం, ముటాపురం గ్రామాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం సామ్రాజ్యవాద కసాయితనాన్ని సవాలు చేసి, మృత్యువును ముద్దాడిన విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ పంథా ఎంచుకున్నారని, దానిని సాధించడానికి వారు చూపిన తెగువ, త్యాగం, ధైర్యం, సామ్రాజ్యవాద వ్యతిరేకత నేటి మన దేశ విద్యార్థి, యువజన ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్రను వేసిందని అన్నారు.వారు వెదజల్లిన త్యాగాల విప్లవ పరిమళం నేటికీ స్ఫూర్తినిస్తూనే ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్య వ్యవస్థలో విధానాలలో మతోన్మాదాన్ని, కాషాయకరణాన్ని జొప్పించే ప్రయత్నం చేస్తుందని, విమర్శించారు. నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చి పూర్తిగా ప్రాథమిక విద్యను పేద-మధ్య తరగతి విద్యార్థులకు దూరం చేసే కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలలో స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల యొక్క చరిత్రను తీసివేస్తూ దేశ స్వాతంత్ర ఉద్యమానికి సంబంధం లేని వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రోజురోజుకీ నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో శాస్త్రీయ విద్యా విధానం కొరకై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య వనజ రాథోడ్, ఒక్కంతల ప్రతాప్, ముటాపురం సర్పంచ్ ఏలూరు రామారావు, వార్డు మెంబర్ గుగులోతు వీరు, జిల్లా కమిటీ సభ్యులు రాసాల నవీన్, చీర్ల చక్రి, డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎలమద్ది లెనిన్, మండల నాయకులు నగేష్,మీగడ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా అభిమానులు,, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ ప్రధాన కూడళ్ళల్లో కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు సుమారు 230కి పైగా గ్రామాల్లో ఫౌండేషన్ లబ్ధిదారులు, మద్దతుదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాలంటీర్లు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరు కాలేకపోయినా..ఆయనపై ఉన్న విశ్వాసం, ఆయన చేస్తున్న సేవల పట్ల అభిమానంతో ప్రజలు స్వచ్ఛందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు, ప్రజలు మాట్లాడుతూ.. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమనగల్లు నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పట్టణ అధ్యక్షులు మానయ్య, అప్పం శ్రీను, శివలింగం, కాలే మల్లయ్య, సర్పంచ్ లు మండ్లి రాములు, రవి, ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ లు శ్రీరాములు, నర్సింహ, సీనియర్ నాయకులు గాజుల శ్రీను, బొబ్బిలి రాజశేఖర్, చందు, రాఘ్య, మస్న గిరి మల్లేష్, కండే సాయి, వెల్దండ మండలంలో సర్పంచ్ రమేష్ నాయక్, అరుణ్, రవీందర్, గాన్య, మహిపాల్, శంకర్, మాజీ ఎంపీటీసీ కొండల్, మాజీ సర్పంచ్ లు పంతుల, దశరథ్, లాలు, రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ లు సురేందర్, సీనియర్ నాయకులు నర్సింగ్, లక్ష్మణ్, రమేష్, శ్రీను, చంద్రయ్య, వెంకటేష్, కల్వకుర్తి మండలంలో యాదయ్య, శ్రీశైలం యాదవ్, లింగసానిపల్లి వినోద్ రెడ్డి, తుర్కలపల్లి విజేందర్ రెడ్డి, తర్నికల్ యూసుఫ్, రాజు నాయక్, ఎముక రవి, బంగారయ్య, అనిల్ కుమార్, కడ్తల్ మండలంలో సర్పంచ్ లు శిల్ప శ్రీకాంత్,చిట్టి రమేష్,చిట్టి రమేష్, ఉప సర్పంచ్ రవీందర్,వార్డు సభ్యులు బాను కిరణ్,ఎస్ సెల్ పోతుగంటి అశోక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోసు రవి,సీనియర్ నాయకులు జహంగీర్, అస్గర్ అలీ,బ్రహ్మాచారి, తలకొండపల్లి మండలంలో సర్పంచ్ లు దాస్ నాయక్, కళ్యాణ్, రాజు,శ్రీను,రాజు, ఉప సర్పంచ్ లు రాఘవెందర్ యాదవ్,రమేష్ యాదవ్,నరసింహ,గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లు నరేందర్ గౌడ్,రాజు,వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి,రాజు,శ్రీను నాయక్,మహేష్,కృష్ణ,అంజలి,అజయ్,సీనియర్ నాయకులు తిరుపతి,కిషన్,భాస్కర్,భరత్ రెడ్డి, విజయ్,పరవీందర్, ప్రకాష్,గౌస్,శివరాజ్, సుధాకర్, రాజు, రవి,మాడుగుల మండలంలో సర్పంచ్ లు రజిత దేవయ్య గౌడ్,శ్రీను నాయక్,రాజు, కోటెష్,ఉప సర్పంచ్ లు సూదిని శరత్ రెడ్డి,వఇ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మాజీ సర్పంచ్ లు కాట్ల యాదయ్య,

ఫౌండేషన్ సబ్యులు జైపాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి -
# -- నివారణ టీకా కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**

చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామంలో బుధవారం నాడు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశుగ్రాస రక్షణ మరియు పశువుల ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా, పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు నేరుగా టీకాలు వేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య మాట్లాడుతూ.. పశువులకు సోకే అత్యంత ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు టీకాలు ఏకైక మార్గమని పేర్కొన్నారు. ప్రతి రైతు తమ పశు వులకు తప్పనిసరిగా టీకాలు వేయించి, పశుసంపదను కాపాడుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం విషయంలో రైతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ మల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎడ్ల శ్రీశైలం, పాల సెంటర్ చైర్మన్ దాసరి సైదులు, గౌరెల్ల కాపరి సంఘం అధ్యక్షులు మెట్టు నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేష్, బొజ్జ బుచ్చయ్య మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# కల్తీ పదార్థాలతో తినుబండారాల్ల తయారీ

## దాడి చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు



**గండిపేట(క్రైం మిర్రర్):** కల్తీ పదార్థాలు ఉపయోగించి చిన్న పిల్లలు తినే తినుబండాళ్లను తయారు చేస్తున్న కేంద్రాలను గురించి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. కాటేదాన్‌లోని ఇంద్రా సోసైటీ సర్వే నెంబర్ 234లోని ప్లాట్ నెంబర్ 646లో మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీలో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ, హానికరమైన పదార్థాలు తయారు చేస్తుండడంతో ముగ్గురు నిందితులతో పాటు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సై ?స విశ్వనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన ఆఫ్రీద్ అన్సారీ(22), యాసిన్(32), ఖాత్రిషాన్‌లు మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీని నిర్వహిస్తున్నారన్నారు. అందులో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ, హానికరమైన పదార్థాలు, కెమికల్స్ వాడి చిన్న పిల్లలు తినే డోనట్ బన్స్, కేక్‌లను తయారు చేస్తున్నారన్నారు. ఎవరికి అనుమానం రాకుండా కుల్లిపోయిన, పగిలిపోయిన కోడి గుడ్లు తీసుకువచ్చి దానికి కెమికల్ పౌడర్‌లు కలిపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అపరిశుభ్రమైన ప్రదేశంలో పిల్లలు తినే డోనట్ బన్స్, కేక్‌లను తయారు చేస్తున్నారన్నారు. పంచనామా నిర్వహించి తదుపరి చర్య నిమిత్తం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాల నివారణ

## నేరేడుచర్ల మండల ఎస్ఐ రవీందర్

**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ, డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలను నివారించవచ్చునని మండల ఎస్ఐ రవీందర్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండల పరిధిలో బుధవారం అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవచ్చని అన్నారు.

# చేనేత కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ కలిసిన పద్మశాలి సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం చేనేత కార్మికులు ఎమ్మెల్సీ ఎల్ రమణ నీ కలిసి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత,చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య గంజి రాములు,దోర్నాల అంజయ్య,గంజి వేణు,సింగం కృష్ణ,గర్దాస్ రాఘవేంద్ర,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్,తదితరులు పాల్గొన్నారు

# 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ విజేతల అభినందన సభ



**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇటీవల సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మెడల్ సాధించిన విజేతల అభినందన సభ బుధవారం ఘనంగా నిర్వహధించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ ముఖ్యఅతిథిగా హజరై విజేతలకు అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో అకాడమీ క్రీడాకారులు మొత్తం 88 మంది పాల్గొని, 63 పతకాలు సాధించడం గొప్ప విజయమని అన్నారు. అదే విధంగా భారతదేశంలో క్రీడాకారులు తమ వ్యక్తిగత ప్రతిభతోనే రాణిస్తున్నారని పేర్కొన్నారు. అకాడమీలో ఉన్న స్విమ్మింగ్ పూల్, క్రీడా భవన్‌లోని అన్ని సౌకర్యాలను సమర్థవంంగా వినియోగించుకోని మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జాతీయ స్థాయికి వెళ్లే క్రీడాకారులు ప్రతి రోజూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. అలాగే పిటిసి, కరీంనగర్, అంబర్‌పేట్, టిజిపిఏ సిబ్బంది కూడా మంచి ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్స్‌కు లైసన్ ఆఫీసరుగా అసిస్టెంట్ డైరెక్టర్ పిసివి రమణ, డిఎస్‌పి ఏ.తిరుపతిలను అకాడమీ డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ జి.వెంకటరావు మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్‌కు సంబంధించిన, క్రీడాకారులు వారు సాధించిన పతకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి.మురళీధర్, జి.కవిత, వెంకటేశ్వర్లు, శ్రీరామ్‌మూర్తి, కేఆర్‌కే ప్రసాద్, మధుకర్‌స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్స్ జి.వెంకటరావు, నాగేశ్వరరావు, వేమా శ్రీనివాసరెడ్డి, వి.శ్రీనివాసరావు, కె.నరహరి, డిఎస్‌పిలు ఆదూరి శ్రీనివాసరావు, ఎం.సందీప్‌రెడ్డి, సతీష్‌కుమార్, పిజి రెడ్డి, బి.కృష్ణ, ఏ.తిరుపతి, పతకాల విజేతలు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు..వదంతులను నమ్మవద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఎక్కడా లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అసత్య వదంతుల కారణంగా, ప్రజలు అనవసర ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి, ఇంధనం నింపించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి, ఇంధనం నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలగడంతో పాటు, అనవసర గందరగోళ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న నిర్ధారించని సమాచారాన్ని నమ్మకూడదని, అలాంటి సమాచారాన్ని ఇతరులకు పంపించడం ద్వారా, వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలు తమ సాధారణ అవసరాల మేరకే ఇంధనం వినియోగించుకోవాలని, ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని కోరారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ పవార్ హెచ్చరించారు.



# మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కూకట్ పల్లి,మార్చి 25 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బుధవారం సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ ఉచిత వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ నిర్వహించిన వైద్య శిబిరానికి 200 మంది పైగా ఉచిత బిపి, షుగర్, ఈసీజీ, డెంటల్,డాక్టర్ పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ సీనియర్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్, ప్రశాంత్ కుమార్ మెడికవర్, రమేష్, రాజు యాదవ్, త్రినాధ్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కర్సివ్ హ్యాండ్రైటింగ్ శిక్షణ కార్యక్రమం




**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు బిజీ బీస్ ట్రెజర్ ఐలాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కర్సివ్ హ్యాండ్రైటింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గత పదిహేను రోజులుగా ప్రత్యేక తరగతులు నిర్వహించి కర్సివ్ రైటింగ్‌ను ఎలా సరైన విధంగా రాయాలో విద్యార్థులకు వివరంగా బోధించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వార విద్యార్థుల్లో రాత నైపుణ్యం మెరుగుపడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత, సుధా, మణికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్‌నాయక్, మణికొండ మున్సిపాలిటీ ఆల్ కాలనీస్ మాజీ అధ్యక్షులు సీతారా...

# నకిలీ అల్లం వెల్లులి పేస్ట్ తయారీ ముఠా గుట్టురట్టు

### ముగ్గురు నిందితుల అరెస్ట్ 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్, ప్రమాదకర రసాయనాలు స్వాధీనం



**గండిపేట(క్రైం మిర్రర్):** హైదరాబాద్ సిటీ కమిషన ర్ టాస్క్‌ఫోర్స్(జూబ్లీహిల్స్ జోన్) బృందం, ఫుడ్ అడల్టరేషన్(ఆహార కల్తీ నియంత్రణ) విభాగం అధికారులతో కలిసి అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్, ఎంఎంపహాడీలలో గల డెక్కన్ ట్రేడర్స్ గోడౌన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నకిలీ అల్లంవెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోహెల్ చరానియా(38), రహీమ్ చరానియా(36), అమిత్ చరానియా(35)లను అదుపులోకి తీసుకోని అల్లం వెల్లుల్లి పేస్ట్ 70 క్వింటాళ్లు, సింథటిక్ ఫుడ్ కలర్ ప్యాకెట్లు ఒక బాక్స్, శాంటిక్ యాసిడ్ టిన్ (40 లీటర్లు), ఆదిత్య బిర్లా కెమికల్స్ 1 బాక్స్ మొత్తం 3.50 లక్షల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురు కలిసి ఎంఎంపహాడీలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో గోడైన్‌లను నడుపుతున్నారన్నారు. వీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు గడించడం కోసం శాంటిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్, వెల్లుల్లి పొట్టును కలిపి నకిలీ అల్లం వెల్లుల పేస్ట్‌ను తయారు చేస్తున్నారన్నారు. ఈ తయారీ ప్రక్రియ అత్యంత అపరిశుభ్రంగా, ఈగలు, దుమ్మధూళి మధ్య జరుగుతుందన్నారు. ఇలా తయారు చేసిన ప్రమాదకరమైన పేస్ట్‌ను ప్లాస్టిక్ డబ్బాల్లో నింపి హైదరాబాద్ నగరంలోని హోల్‌సేల్ కిరణా దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారన్నారు. పక్కా సమాచారంతో జరిగిన ఈ దాడిలో నిందితులను పట్టుకోని, స్వాధీనం చేసుకున్న సొత్తుతో సహా తదుపరి చర్యల నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడి జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.యదేందర్, వారి ఇబ్బంది, అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు.

# గ్రామ సర్పంచుల హక్కులను సాధిద్దాం

### దేశ ప్రగతిలో సర్పంచుల భాగస్వామ్యం వెలకట్టలేనిది

### జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడిగా కొప్పుల వెంకటరెడ్డి నియామకం

### యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సులో రాష్ట్ర వ్యవస్థాపక సౌధాని భూమన్న యాదవ్




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** తెలంగాణ రాష్ట్రంలోని నూతన గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన సర్పంచుల సమస్యల పరిష్కారానికి వారి హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ అన్నారు.బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వివేరా హోటల్లో జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం సాధించడానికి గ్రామ ప్రథమ పౌరులు సర్పంచుల ద్వారానే సాధ్యమవుతుందని ఆనాడే మహాత్మా గాంధీ బోధించారని అన్నారు.నేడు వారి ఆశయ సాధనకు పాటుపడుతున్న సర్పంచ్లకు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని గ్రామాలకు ఎన్నికైన సర్పంచులు గ్రామంలోని ప్రజా సమస్యలతో పాటు గ్రామ అభివృద్ధికి సంక్షేమానికి 24 గంటలు కృషి చేస్తున్న సర్పంచుల వేతనాలను 6500 నుండి 25 వేల వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర నిధులు రాష్ట్ర నిధులు పాటు గ్రామాలలోని సొంత గ్రామ పనుల నిధులను వెంటనే ఫ్రీజింగు తొలగించాలని ఆయన కోరారు.గ్రామ సర్పంచులు ప్రజాసేవలో మంచి గుర్తింపు తీసుకొచ్చి గ్రామాలకు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కొప్పుల వెంకటరెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలుగా టేకు మంజుల, ప్రధాన కార్యదర్శిగా గిరికంటి నిరంజన్ గౌడ్ ఉపాధ్యక్షులుగా తాండ్రా నారాయణస్వామి,జెన్నా సిద్ధులు,ఇటమోని గీతా యాదవ్, కార్యదర్శిగా చిన్నం బీరప్ప, ప్రచార కార్యదర్శి భూక్య రాజారాం నాయక్,సహాయ కార్యదర్శి ఒగ్గు రవళి రాణా ప్రతాప్ ,కోశాధికారిగా కాసులు అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,కమిటీకి జిల్లా సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అండగా ఉంటానని సర్పంచ్ హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి కీర్తి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి అవినాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుర్వి మల్లేష్ గౌడ్,రాష్ట్ర సలహాదారులు రవీందర్ యాదవ్,జిల్లాలోని వివిధ మండల ఫోరం అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏండ్లు అవుతున్న పూర్తికానీ బునాధిగాని కాల్వ

### తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతైన పూర్తి అవుతుంది అనుకుంటే

### రాష్ట్రం ఏర్పాటైన మారని ప్రభుత్వాల పనితీరు

### ప్రజాప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వం అనే మాటలు నీటి మూటలేనా!



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి పత్రికల వారితో బుధవారం రోజు మాట్లాడుతూ ఆత్మకూర్(ఎం) మండలంలో బునాధిగాని కాలువకు శంకుస్థాపన చేసి నేటికీ 20 సంవత్సరాలు అయినా నేటి వరకు బునాదిగాని కాల్వ పూర్తి కాలేదు.ఇప్పటివరకు కాలువ నుండి చుక్కనీరు కూడా చెరువులలోకి వెళ్లలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని రామన్నపేట అసెంబ్లీ శాసన సభ్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ఉన్నప్పుడు బునాధిగాని కాల్వ పనులు ప్రారంభింపచేశారు.ఆ తర్వాత మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆలేరు అసెంబ్లీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ 5 ఏండ్లు అయినా పూర్తి చేయలేకపోయారు.ఆతర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అయిన మారుతుంది అనుకున్న ప్రజలకు పది సంవత్సరాలు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలోను గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వచ్చిన మార్పు లేదు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా ఈ కాల్వని పూర్తి చేయలేదు కానీ నేను బీర్ల ఐలయ్యను కాను నీళ్ల ఐలయ్య అని చెప్పుకుంటూ రైతులని ప్రజలను మోసం చేస్తూ మాది ప్రజాపాలనని చెప్తూ పుట్ట గడుపుకునే ఎమ్మెల్యే ఈ బునాధిగానిది కాల్వను పూర్తిచేసి నీటిని అందించి అప్పుడు మీరు నీళ్ల ఐలయ్యగా నిరూపించుకోండి అని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

# చలో ఇందిరాపార్కుకు బయలుదేరిన చేనేత కార్మికులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు బుధవారం రోజు చేనేత పరిశ్రమ మరియు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇందిరాపార్కు లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు బయలుదేరిన మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు గర్దాసు లింగయ్య, వంగరి బుచ్చి రాములు,గుర్రం నరసింహ,రచ్చ రమేష్, ఎలగందుల శీను,తదితరులు ఉన్నారు.



# గ్రామ నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని మొరిపిరాల,మోదుకుంట గ్రామపంచాయతీలలోని నర్సరీలను బుధవారం రోజు పరిశీలించిన ఎంపిడిఓ జె రాములు నాయక్.అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపిడిఓ. వీరివెంటా పంచాయతీ కార్యదర్శి నాగుల రాఘవేందర్ యాదవ్,ఏఫ్ఏలు, వాచర్లు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన పొనగాని స్వామి రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది.వారు10. సంవత్సరాల నుండి హమాలీ పనిచేసేస్తూ జీవనం సాగిస్తున్న అతను రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది.హమాలి సంఘం కమిటీ సభ్యులు.తమలో ఒకడైన వాడు లేకపోవడంతో వారు చాలా బాధపడుతూ పొనగాని స్వామి కుటుంబానికి హమాలీ సంఘం కమిటీ సభ్యులు ఎప్పుడు అండగా ఉంటామని అతనికి కుటుంబ సభ్యులకు హమాలీ సంఘం తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి, ఉపాధ్యక్షులు సోలిపురం వెంకటరెడ్డి,కమిటీ సభ్యులు వంగపల్లి యాదయ్య,గోపన వేణి ఐలయ్య,కచేరవేణి ఐలయ్య, మేడి బాలకృష్ణయ్య,దండు మచ్చగిరి,కన్నెబోయిన నరసింహ,కన్నెబోయిన మల్లయ్య,రచ్చ రామ్ రెడ్డి, ఘర్షకోట వెంకటయ్య,అంబోజు అంజయ్య,లోడీ కుమార్,కచర బోయిన మచ్చగిరి,నరిగే కిష్టయ్య,బొలుగుల గోపాల్, బొలుగుల బాలయ్య,మద్దికుంట గోపాల్, బొలుగుల ఉప్పలయ్య, ముక్కిడి కిష్టయ్య, మేడి చంద్రయ్య, అంబోజి దశరథ, ఘర్షకోట యాదగిరి, ఎస్.కె రాజి బండి మల్లయ్య,లోడి స్వామి, కన్నెబోయిన కిష్టయ్య, అంబోజు పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 26-3-2026


# జల ప్రళయం: ముంచుకొస్తున్న ముప్పు
# రేపటి యుద్ధం నీటి కోసమేనా?

తదుపరి ప్రపంచ యుద్ధం చమురు కోసం జరగదు, అది నీటి కోసం జరుగుతుంది ఇది కేవలం పర్యావరణవేత్తల హెచ్చరిక మాత్రమే కాదు, మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అద్దం పడుతున్న చేదు నిజం. ఒకప్పుడు ప్రకృతి ప్రసాదించిన ఉచిత వనరుగా భావించిన నీరు, నేడు అత్యంత ఖరీదైన మరియు వ్యూహాత్మక ఆయుధంగా మారుతోంది. నీటి కొరత అనేది కేవలం ఒక పర్యావరణ సమస్య కాదు,అది భౌగోళిక రాజకీయాలను శాసించే శక్తిగా అవతరిస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో, అందునా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో నీటి పంపకాల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు, సామాజిక ఉద్రిక్తతలు ఈ హెచ్చరికలోని తీవ్రతను మనకు కళ్లకు కడుతున్నాయి.ఐక్యరాజ్యసమితి (ఖచీ) తాజా నివేదికల ప్రకారం, ప్రపంచ జనాభాలో దాదాపు 40% మంది ఇప్పటికే తీవ్రమైన నీటి కొరతను అనుభవిస్తున్నారు. 2050 నాటికి ఈ సంఖ్య 50% పైగా పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం భూమిపై దాదాపు 2.2 బిలియన్ల మందికి సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేదు. ఇది కేవలం ఆఫ్రికా లేదా ఆసియా దేశాల సమస్య మాత్రమే కాదు. అమెరికాలోని కాలిఫోర్నియా వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాలు సైతం దశాబ్ద కాలంగా కరువుతో పోరాడుతున్నాయి.భారతదేశం విషయానికి వస్తే, పరిస్థితి అత్యంత గంభీరంగా ఉంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, మన దేశం చరిత్రలోనే అతిపెద్ద నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ఈ జాబితాలో ఐటి హబ్‌లుగా పేరుగాంచిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు ఉండటం గమనార్హం. దాదాపు 600 మిలియన్ల భారతీయులు తీవ్రమైన వాటర్ స్ట్రెస్ (నీటి ఒత్తిడి) మధ్య బతుకుతున్నారు. ప్రతి ఏటా కలుషిత నీటి వల్ల సుమారు రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. నీటి కోసం యుద్ధాలు అనేవి భవిష్యత్తులో జరగబోయేవి కావు, అవి ఇప్పటికే సూక్ష్మ రూపంలో ప్రారంభమయ్యాయి. అంతర్గత వివాదాలు (భారతదేశం)లో కావేరి వివాదం కర్ణాటక మరియు తమిళనాడు మధ్య దశాబ్దాలుగా నడుస్తున్న ఈ వివాదం 2016లో తీవ్ర హింసకు దారితీసింది. బస్సులు తగులబెట్టడం, కర్ఫ్యూ విధించడం వంటి పరిణామాలు నీటి కోసం మనుషులు ఎంతటి స్థాయికైనా వెళ్తారని నిరూపించాయి. తెలుగు రాష్ట్రాల మధ్య పోరు, కృష్ణా మరియు గోదావరి నదీ జలాల పంపకాల్లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి, నీటి విడుదల వంటి అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, ప్రాంతీయ ఆత్మగౌరవ సమస్యగా రాజకీయ రంగు పులుముకుంటోంది. అంతర్జాతీయ వివాదాలు చుస్తే నైలు నది, ఇథియోపియా నిర్మిస్తున్న గ్రాండ్ ఎథియోపియన్ రినైసాన్స్ డ్యామ్ (+జు=ఐ) వల్ల తమకు అందే నీరు తగ్గిపోతుందని ఈజిప్ట్ ఆందోళన చెందుతోంది. ఇది ఈశాన్య ఆఫ్రికాలో యుద్ధ మేఘాలను కమ్ముకొనేలా చేస్తోంది.మెకాంగ్ నది చైనా తన భూభాగంలో మెకాంగ్ నదిపై నిర్మిస్తున్న డ్యామ్‌ల వల్ల థాయ్‌లాండ్, వియత్నాం, లావోస్ వంటి దిగువ దేశాలు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. సింధు నది భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన ప్రతిసారీ సింధు నదీ జలాల ఒప్పందం ప్రస్తావనకు వస్తుంది. నీటిని ఆపేస్తామన్న హెచ్చరికలు దౌత్యపరమైన ఆయుధాలుగా మారుతున్నాయి. నీటి సంక్షోభం ప్రకృతి సిద్ధంగా వచ్చింది కాదు, అది మానవ తప్పిదాల వల్ల కలిగిన విపత్తు. 1950లో 2.5 బిలియన్లుగా ఉన్న ప్రపంచ జనాభా ఇప్పుడు 8 బిలియన్లకు చేరింది. జనాభా పెరిగేకొద్దీ ఆహార అవసరాలు పెరిగాయి, తద్వారా వ్యవసాయానికి మరియు గృహ అవసరాలకు నీటి డిమాండ్ అనూహ్యంగా పెరిగింది.గ్లోబల్ వార్మింగ్ వల్ల వర్షపాత క్రమం తప్పింది. ఒకప్పుడు జూన్ మొదటి వారంలో వచ్చే రుతుపవనాలు ఇప్పుడు



అనిశ్చితంగా మారాయి. హిమాలయాల్లోని మంచు కరగడం వల్ల గంగ, యమున వంటి జీవనదుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. భారతదేశంలో లభ్యమయ్యే మంచినీటిలో 80-85% కేవలం వ్యవసాయానికే వాడుతున్నాము. అందులోనూ వరి, చెరకు వంటి అధిక నీరు అవసరమయ్యే పంటలను నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పండించడం వల్ల భూగర్భ జలాలు ఖాళీ అవుతున్నాయి. సంప్రదాయ నీటిపారుదల పద్ధతుల్లో 50% నీరు వృధా అవుతోంది. పరిశ్రమల నుండి వచ్చే రసాయన వ్యర్థాలు నదులను విషతుల్యం చేస్తున్నాయి. యమునా నదిలో పేరుకుపోతున్న నురగ, బెంగళూరులోని బేలందూరు చెరువు తగులబడటం వంటి సంఘటనలు మన నీటి వనరుల దుస్థితికి నిదర్శనం. పట్టణీకరణ పేరుతో చెరువులను పూడ్చి అపార్ట్‌మెంట్లు కట్టడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకుండా పోయింది. దీనివల్ల కొద్దిపాటి వర్షానికే నగరాలు మునిగిపోతున్నాయి (ఖతీఝఐ ఖీశ్రీశీశీం), కానీ భూగర్భంలో మాత్రం చుక్క నీరు ఉండటం లేదు.దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ నగరం 2018లో 'డే జీరో'ను ప్రకటించింది. అంటే ఆ నగరంలో ట్యాపుల్లో నీరు రావడం ఆగిపోయే రోజు. ప్రజలు రేషన్ పద్ధతిలో నీటిని తీసుకోవాల్సి వచ్చింది. చెన్నై నగరం కూడా 2019లో దాదాపు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది.పరిశోధకులు చెబుతున్న దాని ప్రకారం, నీటి కొరత వల్ల సామాజిక అస్థిరత ఏర్పడుతుంది. 2011లో సిరియాలో ప్రారంభమైన అంతర్యుద్ధానికి 2006-2010 మధ్య వచ్చిన భయంకరమైన కరువే ప్రధాన కారణమని భావిస్తారు. సుమారు 1.5 మిలియన్ల మంది గ్రామీణులు నగరాలకు వలస వెళ్లడం వల్ల ఏర్పడిన ఆర్థిక ఒత్తిడి విప్లవానికి దారితీసింది. భారతదేశంలో కూడా నీటి కోసం గ్రామాల్లో గొడవలు, ట్యాంకర్ల వద్ద దాడులు మనం నిత్యం చూస్తున్నాం. ఇది భవిష్యత్తులో పెద్ద ఎత్తున నీటి అల్లర్ల కు (ఔఅవతీ =ఐశీం) దారితీసే ప్రమాదం ఉంది.

పరిస్థితి విషమిస్తున్నా, మనం ఇప్పుడే మేల్కొంటే ముప్పును తప్పించవచ్చు. వర్షపు నీటి సేకరణ (=ఖఐఅఫ్‌వతీ ఖతీజవర్‌ఐఅస్త్ర) అనేది ప్రతి ఇంటికి తప్పనిసరి కావాలి. భూగర్భ జల మట్టాన్ని పెంచడానికి ఇంకుడు గుంతల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరగాలి. ఆంధ్రప్రదేశ్‌లో నీరు-చెట్టు లేదా తెలంగాణలో మిషన్ కాకతీయ వంటి చెరువుల పునరుద్ధరణ పథకాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తాయి. వీటిని రాజకీయాలకు అతీతంగా నిరంతరం కొనసాగించాలి.సంప్రదాయ పద్ధతులను వీడి, ఇజ్రాయెల్ తరహాలో బిందు సేద్యం (ఐతీఅజూ ×తీతీఅస్త్రఫ్‌ఐశీఅ) మరియు తుంపర సేద్యం (రాజూతీఐఅఎశ్రీవతీ) వైపు రైతులను మళ్లించాలి. దీనివల్ల నీటి వినియోగం 60% తగ్గుతుంది మరియు దిగుబడి పెరుగుతుంది. పంట మార్పిడి పద్ధతులను ప్రోత్సహించాలి.మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి పరిశ్రమలకు, ఉద్యానవనాలకు వాడాలి. సింగపూర్ వంటి దేశాలు తమ అవసరాల్లో అత్యధిక భాగాన్ని రీసైక్లింగ్ ద్వారానే తీర్చుకుంటున్నాయి. ప్రతి అపార్ట్‌మెంట్ మరియు పరిశ్రమలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్' (ూూ) ఉండాలి.భారతదేశం వంటి దేశాల్లో ఒకచోట వరదలు, మరోచోట కరువు ఉంటాయి. నదుల అనుసంధానం ద్వారా నీటిని సమతుల్యం చేయవచ్చు. అయితే, ఇది పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా శాస్త్రీయంగా జరగాలి. పట్టిసీమ ప్రాజెక్ట్ వంటివి ఈ దిశగా వేసిన అడుగులుగా భావించవచ్చు.తీరప్రాంత నగరాలైన చెన్నై, విశాఖపట్నం వంటి చోట్ల సముద్రపు నీటిని త్రాగునీరుగా మార్చే ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించవచ్చు. ఇది ఖర్చుతో కూడుకున్నదైనా, భవిష్యత్తులో తప్పనిసరి కానుంది.నీటి యుద్ధాలను ఆపడం అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. అది ప్రతి పౌరుడి బాధ్యత. బ్రష్ చేసేటప్పుడు ట్యాప్ కట్టేయడం, షవర్ బదులు బకెట్ వాడడం వంటి చిన్న చిన్న మార్పులే పెద్ద ఫలితాలను ఇస్తాయి. జలమే జీవధార అనే సూక్తిని మాటల్లోనే కాదు, చేతల్లోనూ చూపాలి. మన పూర్వీకులు మనకు నదులను, చెరువులను వారసత్వంగా ఇచ్చారు. మనం మన తర్వాతి తరానికి ఎండిపోయిన భూమిని, విషపూరితమైన నదులను ఇస్తామా? లేక పచ్చని ప్రకృతిని, స్వచ్ఛమైన జలాలను ఇస్తామా? అనేది మన ప్రస్తుత చర్యలపైనే ఆధారపడి ఉంటుంది. నీటి యుద్ధాలు రాని ప్రపంచం కావాలంటే, నీటిని సంరక్షించే ప్రపంచం వైపు మనం అడుగులు వేయాలి. నీరు ఉంటేనే రేపు ఉంటుంది (ఔఅవతీ అం ఎశీఏశీతీతీశీ) అనేది కేవలం నినాదం కాదు, అది మన మనుగడ మంత్రం కావాలి.

డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169



## మమ్మల్ని అడ్డుకునేది ఎవరు?అంటున్న ఇసుక దళారులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామ బిక్కేరు వాగు నుండి ఉదయం 6-00 గంటల నుంచే భారీగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని, అధికారుల నిర్లక్ష్యం వలన,లేనియెడల అధికారుల అండతోనే ఈ దందా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు పక్కనబెట్టి ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ మమ్మల్ని అడ్డుకునేది ఎవరు? అంటూ ఇసుక దళారులు సవాల్ విసురుతున్నారు.దీంతో ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలుగుతుండగా,వాగు పరిసరాలు కూడా దెబ్బతింటున్నాయి.భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయి అని స్థానిక రైతుల ఆవేదన.ఈ ఇసుక అక్రమ రవాణాపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

### బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం ప్రాంతానికి చెందిన 10 నెలల బాబు ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న తరుణంలో ఆ బాబు తల్లిదండ్రులు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించిన వైద్యులు అత్యాధునిక హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారని ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వెల్లడించారు .ఇది వారసత్వంగా వచ్చే అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే అరుదైన ఎముక మజ్జ వ్యాధి గతేడాది డిసెంబర్ 26న సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు. సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమె గాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు మరియు ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు.శస్త్రచికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయిందని ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా రక్తస్రావం ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించి తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించారు.బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించుకున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, బాల కృష్ణ,నాగార్జున పాల్గొన్నారు

## రహదారి భద్రతే లక్ష్యం: 'అరైవ్ అలైవ్'పై ఏసీపీ దిశానిర్దేశం



**మందమర్రి, మార్చి 25 (క్రైమ్ మిర్రర్):** జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రిలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌ఏఐ పెట్రోలింగ్ సిబ్బందికి విధి నిర్వహణపై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల సమయంలో పెట్రోలింగ్ బృందాల అప్రమత్తత ఎంతో మంది ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. కేవలం నిఘా కాకుండా ప్రమాద స్థలాల్లో తక్షణ స్పందన కీలకమని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేలా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రహదారులపై నిలిచిపోయిన వాహనాల వల్ల ఇతరులకు ప్రమాదాలు తలెత్తకుండా హెచ్చరిక బోర్డులు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.రాత్రి వేళల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ఆ సమయంలో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, అతివేగ వాహనదారులను గుర్తించి కట్టడి చేయాలని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతే పోలీసు, ఎన్‌హెచ్‌ఏఐ విభాగాల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ సమావేశంలో మందమర్రి సి.ఐ, రమేష్ , మందమర్రి, కాసిపేట ఎస్సైలు ,ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జన్నాయికోడే నగేష్ డిమాండ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు.ఎలాంటి పదవి లేకున్న కరోనా సమయంలో ప్రతి గ్రామంలో ప్రజలకు కూరగాయలు,నిత్యావసర సరుకులు,మాస్కులు, తాగునీరు,అంబులెన్స్ సౌకర్యం అందించారని గుర్తుచేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అదే అప్పటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరితే లేదు అని మీరు గ్రామ పంచాయతీ తీర్మాణం ఇచ్చిన ఇవ్వకున్న తమ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇస్తామని అవమానించారన్నారు. తీర్మానాలు ఇచ్చిన అన్ని చోట్ల పనులు చెయ్యని దద్దమ్మలు మీరు ఇప్పుడు నిధులు ఇవ్వడం లేదు అనడం సిగ్గు చేటు అని



వారు అన్నారు.గత రెండు సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మకూరు(ఎం) మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఉన్న గ్రామాలకు గణనీయంగా అభివృద్ధి నిధులు మంజూరు చేశారు.ఆత్మకూరు టౌన్ కి 3 కోట్ల 50 లక్షలు, పల్లెపహాడ్ 80 లక్షలు, రాఘవపురం 30 లక్షలు, పుల్లాయిగూడెం 30 లక్షలు, రహీంఖాన్‌పేట 40 లక్షలు, ఖప్రయిపల్లి 40 లక్షలు, తుక్కాపురం 40 లక్షలు, మొదుగుబావిగూడెం 10 లక్షలు నిధులు కేటాయించారని తెలిపారు.ప్రస్తుతం గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకొని గౌరవ ప్రధంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అంకితభావంతో పనిచేయాలని పని కట్టుగొని వ్యక్తి గత విమర్శలు చేస్తే మా నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు పరస్పరం గౌరవంతో వ్యవహరించి,గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుబ్బురు వెంకటేశ్వర్లు,దయ్యాల రాజు, కొమిరెల్లి రాంరెడ్డి,సుంకిశాల ఎల్లయ్య ,జామ యాదయ్య,ఎర్ర గీత విఠల్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 గురువారం 26-3-2026

# ప్రజాభిమానానికి ప్రతిరూపం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

## కల్వకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా 230కి పైగా గ్రామాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు..





**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు సుమారు 230కి పైగా గ్రామాల్లో ఫౌండేషన్ లబ్ధిదారులు, మద్దతుదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. పట్టణాలు, గ్రామాల్లో యువత, మహిళలు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు, పేదలకు ఆహార పంపిణీ, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వయంగా హాజరు కాలేకపోయినా, ఆయనపై ఉన్న విశ్వాసం, సేవల పట్ల ప్రజల్లో ఉన్న అభిమానమే ఈ వేడుకలకు కారణమని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. నియోజకవర్గంలో ఆయనకు పెరుగుతున్న ప్రజాభిమానానికి ఈ వేడుకలు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి, కడ్తల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం మీద, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో భారీ ప్రజాస్పందనతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.



# శ్రీరామనవమి వేడుక

### ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశము ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ ఆలయ చైర్మన్ రంగా వెంకన్న. అనంతరం మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలకు శాసనసభ్యులు వేములను ఆహ్వానించడం జరిగింది అలాగే ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆలయ గోపురానీ ఆవిష్కరించాలని కోరనైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాస్, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జడల చిన్న మల్లయ్య,వనమా వెంకటేశ్వర్లు,పాటి మాధవరెడ్డి, బూరుగు కృష్ణయ్య మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో పెట్రోల్ కొరత? బంకుల వద్ద భారీ రద్దీ

### సగం బంకులు 'నో స్టాక్' బోర్డులతో మూసివేత -- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు






మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 25: పెట్రోల్ కొరత లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికీ, మిర్యాలగూడ పట్టణం మరియు మండలంలో పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. ఇక్కడి పలు పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టి మూసివేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణం, మండల పరిధిలో సగానికి పైగా బంకులు పెట్రోల్ లేమి కారణంగా మూసివేయబడ్డాయి. ప్రభుత్వ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంకు కూడా మూసివేయబడింది. దీంతో తెరిచి ఉన్న కొద్ది బంకుల వద్ద ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు భారీగా క్యూల్లో నిలిచే పరిస్థితి ఏర్పడింది. సాధారణ రోజుల్లో క్యాన్లు, బాటిళ్లలో పెట్రోల్ పోయని బంకు సిబ్బంది, ప్రస్తుతం పరిస్థితి కారణంగా వాటిలో కూడా పెట్రోల్ నింపుతున్నట్లు తెలుస్తోంది. అయితే సమస్యపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో ఆందోళనకు దారి తీస్తోంది. పెట్రోల్ కొరత కారణంగా ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే పౌర సరఫరాల శాఖ, సంబంధిత అధికారులు స్పందించి అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం చూపాలని వాహనదారులు అభ్యర్థిస్తున్నారు.

# హోటళ్లపై సడెన్ రైడ్స్..

## డొమెస్టిక్ గ్యాస్ వినియోగంపై కఠిన హెచ్చరిక!





క్రైమ్ మిర్రర్, నల్గొండ : డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం నల్గొండ పట్టణంలోని పలు హోటళ్లలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇళ్లలో వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటళ్లలో వాడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ, డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. అలాంటి సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలని ఆయన సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా ముగిసిన శ్రీ సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేడుకలు

### సొంత నిధులతో ఆలయ నిర్మాణం నీలం మధు ముదిరాజ్ .. శాస్త్రోక్తంగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠ, భక్తిశ్రద్ధలతో ముగిసిన ద్విదిన క్రతువులు

### వేద మంత్రోచ్చారణల మధ్య ప్రాణ ప్రతిష్ఠ, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ..శ్రీ రామ నామంతో మార్మోగిన చిట్కుల్ పుర వీధులు వీధులు





**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 25:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీ హనుమ సమేత శ్రీ సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ద్విదినాత్మకంగా కొనసాగిన ప్రతిష్ఠాపన క్రతువులు బుధవారం విజయవంతంగా ముగిశాయి. ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్వంత నిధులతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టి, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తీసుకున్న చొరవను కాలనీ వాసులు ప్రశంసించారు. గత నాలుగు రోజులుగా కొనసాగిన ఈ వేడుకల్లో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుంచే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తంలో యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలన కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం స్వామివారికి ప్రత్యేక కళాకుంభాభిషేకం, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించగా, మహానివేదన, మంగళ నీరాజనాల తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామనామ స్మరణతో చిట్కుల్ కాలనీ వీధులు భక్తిమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు.

# ఎస్సీలకు న్యాయం చేయాలి

### బడ్జెట్‌లో నిధులు పెంచాలని మిర్యాలగూడ నాయకుల డిమాండ్



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 25: రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని మిర్యాలగూడ నియోజకవర్గ ఎస్సీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎస్సీల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు బైరం సంపత్, దైదా సత్యం, జానయ్య, ఎరమళ్ల దినేష్, ఎం.అంజిబాబు మాట్లాడుతూ దళితుల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో ఎస్సీ వర్గాలకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను తగిన విధంగా కేటాయించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, గృహాలు, స్వయం ఉపాధి పథకాల విషయంలో కూడా ఎస్సీ వర్గాలకు స్పష్టమైన హామీలు లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన వైఖరిని సరిదిద్దుకొని ఎస్సీ వర్గాలకు న్యాయం చేసేలా బడ్జెట్‌లో నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల తరఫున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ధనమ్మ, ఉమా, వినోద్, పెరుమాళ్ళ శ్రీను, చంటి, శేఖర్, వెంకటేష్, శంకర్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడే ఆపద్బాంధవుడు 108..

### మునుగోడులో ఆకస్మిక తనిఖీలు!

**క్రైమ్ మిర్రర్, నల్గొండ :** అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడే కీలక సేవగా 108 అంబులెన్స్ వ్యవస్థ నిలుస్తుందని క్వాలిటీ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మునుగోడు కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాల పనితీరు, అత్యవసర మందుల నిల్వలు, సంబంధిత రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 108 అంబులెన్స్ ప్రజలకు ప్రాణ భరోసా కల్పించే ఆప్త మిత్రుడని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అన్ని రకాల సౌకర్యాలతో అంబులెన్స్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనంలోని ప్రతి పరికరం సక్రమంగా పనిచేసేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంబులెన్స్ నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# గతంలో కందకం కబ్జా వల్లనే డ్రైనేజ్ సమస్య



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గతంలో కొందరు కందకం కబ్జా వల్లనే డ్రైనేజీ సమస్య ఏర్పడింది. గతం లో కబ్జాకు గురైన కందకాలను అధికారులు, పాలకవర్గం పట్టించుకోని కబ్జాలకు గురైన కందకాలను గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

# మహేశ్వరం శివగంగ కోనేరులో వృద్ధ మహిళా మృతదేహం లభ్యం



**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల కేంద్రంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని ఓ వృద్ధ మహిళ శివగంగ కోనేటి నీటిలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతురాలు ఆనవాలు..ఎరుపు రంగు చీర ధరించిన ఈ వృద్ధ మహిళ వయసు సుమారు 60 నుండి 70 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.